RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 201 గురువారం, జూలై 30, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

# సారీ చెప్పను

## ఆయన్ను తప్పించాల్సిందే మోడీకి రాహుల్ డిమాండ్..!

**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీలో ఈ నెల 20న విద్యార్థులు చేపట్టిన పార్లమెంట్ మార్చ్ పై పోలీసుల బలప్ర యోగానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షాయే ఆదేశాలు ఇచ్చారంటూ లోక్ సభలో ఆరో పించిన విపక్ష నేత రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. లోక్ సభలో తన వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ సభను వాయిదా వేయడం, తిరిగి రాగానే పేపర్ లీక్ ల నిరోధక బిల్లును మూజువాణి ఓటుతో కేంద్రం



ఆమోదింపజేసుకోవడంపై రాహుల్ మండిపడ్డారు.లోక్ సభలో తనను మాట్లాడే అవకాశం కల్పించలేదని ఆరోపిస్తూ.. సాయంత్రం ప్రెస్ మీట్ కమ్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ.. హోం మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని ప్రధాని నరేంద్ర మోదీకి మరోసారి పిలుపునిచ్చారు.క్షమాపణ చెబితే తన ప్రసంగాన్ని కొనసాగించడానికి అనుమతిస్తారని తనకు హామీ లభించిందని విపక్ష నేత రాహుల్ పేర్కొన్నారు. కానీ తాను బీజేపీకి గానీ, ఆర్ఎస్ఎస్‌కు గానీ ఎప్పటికీ క్షమాపణ చెప్పబోనని స్పష్టం చేశారు.

## హైడ్రాపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ, జులై 29 :** హైడ్రాపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.ఈనెల 31న ఎన్డీఎస్ఏ సమావేశంకాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈరోజు (బుధవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నాం..కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు.
వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు.

## ఏపీని బ్యాన్ చేసిన సీఎం విజయ్

### రంగంలోకి కేరళ ముఖ్యమంత్రి!



**తమిళనాడు:** ఇరుగుపొరుగు రాష్ట్రాలకు తమిళనాడు ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చింది. తమ రాష్ట్రంలో పెరుగుతున్న భవన నిర్మాణ, మౌలిక వసతుల అవసరాలను సాకుగా చూపిస్తూ.. రాళ్లు, ఎమ్-శాండ్, మెటల్ జెల్లీ వంటి కీలక నిర్మాణ సామగ్రిని ఇతర రాష్ట్రాలకు తరలిం చడంపై మూడు నెలల పాటు కఠిన నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ రాష్ట్రాలపై ఈ నిర్ణయ ప్రభావం తీవ్రంగా పడనుండగా.. పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలకు మాత్రం మినహాయింపునిచ్చారు.రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా పెరుగుతుండటంతో పాటు భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌కు సరిపడా రాతి ఉత్పత్తులు తమిళనాడులోని క్వారీల నుంచి లభించడం లేదని ప్రభుత్వం తెలిపింది. ఇక్కడి నుంచి పొరుగు రాష్ట్రాలకు భారీగా సామగ్రి తరలిపోవడం వల్ల స్థానికంగా కృత్రిమ కొరత ఏర్పడి, ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అధికార వర్గాలు అభిప్రాయపడ్డాయి. స్థానిక ప్రాజెక్టులు ఆగిపో కుండా చూడటానికే ఈ తాత్కాలిక కట్టుదిట్టమైన పేర్కొంది.

## 'సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి

### : భట్టి విక్రమార్క


**ఢిల్లీ, జులై 29 :** ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుంది: మహేశ్ కుమార్ గౌడ్' సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ నియమించినట్లు చెప్పారు. 50



నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం..కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడ బ్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, చర్చించినట్లు సమాచారం.

### కల్వకుంట్ల కవిత కారుపై

## భారీగా ట్రాఫిక్ చలాన్లు..



**హైదరాబాద్:** టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కారుపై భారీగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆమె కారుపై మొత్తం 25 ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు ఈ-చలాన్ ద్వారా తెలుస్తోంది. ఇక ఈ 25 ట్రాఫిక్ చలాన్ల మొత్తం రూ.21,875గా ఉన్నట్లు తేలింది. ఈ ట్రాఫిక్ ఉల్లంఘనల్లో ఎక్కువ భాగం ఓవర్‌స్పీడింగ్‌కు సంబంధించినవే ఉండటం గమనార్హం. ఫ్యాన్సీ నంబర్ ప్లేట్ వినియోగం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా పార్కింగ్ చేసినందుకు కూడా చలాన్లు నమోదయ్యాయి. వాహనాలు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే.. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధించడం సర్వసాధారణమే. ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, రాంగ్ పార్కింగ్ వంటి ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించిన వాహనదారుల నంబర్ ప్లేట్ల ఆధారంగా ట్రాఫిక్ చలాన్లు వేస్తూ ఉంటారు. ఇక వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించేందుకు ఈ ఫైన్లను భారీగా రాష్ట్ర ప్రభుత్వం పెంచేసింది. అయినప్పటికీ వాహనదారుల్లో మార్పు రావడం లేదు. పదే పదే ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతూ.. ఫైన్లు పడేలా చేసుకుంటున్నారు.

## 'విద్యార్థుల నిరసనపై కేంద్రం మూర్ఖంగా వ్యవహరించింది'..

### - లోక్‌సభలో రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జులై 29:** లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిల్లుపై మాట్లాడుతూ.. పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు.విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్



పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.రాహుల్ ప్రసంగంపై బీజేపీ ఎంపీల అభ్యంతరం..లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. విద్యార్థుల ఆందోళన అంశంపై సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఓ పదం వివాదాస్పదంగా మారింది. దీనిపై అధికార పక్ష ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సభలో నిరసన తెలిపారు.

## ప్రజల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యం

### : పవన్ కళ్యాణ్

**అమరావతి, జులై 29:** ప్రజల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. బుధవారం గుచ్చిమి కుంకీ ఏనుగుల శిబిరాన్ని వర్చువల్‌గా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. దశాబ్దాల నుంచి నెలకున్న మానవ - ఏనుగు సంఘర్షణలకు శాస్త్రీయ పరిష్కారంగా గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. ఆధునిక సాంకేతికతతో మన్యంలో అటవీ ఏనుగుల సమస్యకు పరిష్కారం దొరికిందని తెలిపారు. ఇది రైతుల పంటలు, ప్రజల ప్రాణాల రక్షణకు కీలక ముందడుగు అని అభివర్ణించారు.అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు గ్రామాల్లోకి ప్రవేశించి పంటలు ధ్వంసం చేయడంతో ప్రజలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో చాలా కాలంగా ఈ ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నప్పుడు స్థానిక ప్రజలు ఈ



సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వ బాధ్యతగా భావించి.. గుచ్చిమి ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేశామని వివరించారు.ఉత్తరాంధ్రలో మానవ - ఏనుగు సంఘర్షణల నివారణలో ఈ కేంద్రం ఓ కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఏపీ డిప్యూటీ సీఎం తెలిపారు. మనుషులు, ఏనుగులు మధ్య సామరస్య జీవనానికి వేదికగా ఈ గుచ్చిమి ఏనుగుల క్యాంప్ నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నానని చెప్పారు. కర్ణాటక ప్రభుత్వం, అక్కడి ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. మన విజ్ఞప్తిని గౌరవించి, ఎంతో ఆప్యాయతతో నాలుగు కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించడం వారి గొప్ప మనసు, స్నేహభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏనుగులను ఇవ్వడం అనేది సంపద ఇచ్చినట్లుగా అక్కడ ప్రజలు భావిస్తారని వివరించారు. అయినా తెలుగు ప్రజల రక్షణ కోసం ప్రేమతో కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించిన కర్ణాటక ప్రభుత్వంతోపాటు ఆ రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి కె.అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితోపాటు పాల్గొన్నారు.

## భారత్, చైనాపై 100 శాతం సుంకాలు..

### రష్యాపై ఆంక్షల బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం..




**అమెరికా:** రష్యాపై మరింత కఠిన ఆర్థిక ఆంక్షలు విధించే కీలక బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు అమల్లోకి వస్తే, రష్యా నుంచి భారీగా చమురు, సహజ వాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభించనుంది ఈ బిల్లును దివంగత సెనెటర్ లిండ్సే గ్రాహమ్, డెమోక్రటిక్ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంటాల్ కలిసి రూపొందించారు. సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు 86-12 ఓట్లతో మద్దతు లభించింది. అయితే ఇది ఇంకా పూర్తిస్థాయి చట్టం కాలేదు. సెనెట్‌లో మరిన్ని దశలు పూర్తి చేసిన తర్వాత ప్రతినిధుల సభ ఆమోదం పొందాలి. అనంతరం అధ్యక్షుడి సంతకం జరిగితే ఇది చట్టంగా మారుతుంది ప్రస్తుతం రష్యా నుంచి భారత్ గణనీయంగా ముడి చమురు దిగుమతి చేసుకుంటోంది. కొత్త బిల్లు ప్రకారం, రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు కొనసాగించే ప్రధాన దేశాలపై గరిష్ఠంగా 100 శాతం టారిఫ్‌లు విధించే అవకాశం ఉంటుంది. అయితే ఈ టారిఫ్‌లను ఎప్పుడు, ఏ దేశంపై, ఎంత మేరకు అమలు చేయాలన్న తుది నిర్ణయం అమెరికా అధ్యక్షుడి పరిధిలో ఉంటుంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఆర్థిక వనరులు అందకుండా చేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని అమెరికా చెబుతోంది.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

- కుల్కచర్లలో ఓటర్ల నమోదు, సవరణల పరిశీలన
- పారదర్శకంగా ఓటర్ జాబితా రూపకల్పన చేయాలి..
- పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మారుతి కిరణ్

**కుల్కచర్ల, జూలై 30 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా, మండల ప్రవాస్ అభియాన్ సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు తిర్మలాపూర్, ఇప్పాయిపల్లి, కుసుమసముద్రం, గౌరిగడ్డ తండా, పుట్టపాడు, ఘనపూర్ గ్రామాల్లో పార్టీ నేతలు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ?కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మారుతి కిరణ్ బూనేటి, పార్టీ బూత్ స్థాయి



సహాయకులు, సంబంధిత అధికారులతో కలిసి ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మారుతి కిరణ్ బూనేటి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదు, సవరణలు, తొలగింపులు, చిరునామా మార్పులు తదితర ప్రక్రియలను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య, కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వార్వల్ల అంజిలయ్య, పరిగి అసెంబ్లీ సమగ్ర సవరణ ఇన్‌చార్జ్ కేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, వికారాబాద్ జిల్లా ఇతర వెనుకబడిన వర్గాల మోర్చా కన్వీనర్ జాజుల అనిల్, జిల్లా సహ కన్వీనర్ ఆంజ నేయులు, దోమ రమేష్ కుమార్, యువమోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల ప్రధాన కార ్యదర్శులు హనుమంతు, నరేష్, మొనాచారి, బుచ్చన్న, రాజు, పార్టీ బూత్ స్థాయి సహాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి..



- పచ్చదనంతోనే ఆరోగ్యవంతమైన సమాజం
- ఖుదావంద్ పూర్ సర్పంచ్ మోడే యాదయ్య

**పరిగి, జూలై 30 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ మోడీ యాదయ్య తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని ఖుదావంద్ పూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక "హరితహారం (వన మహోత్సవం)" కార్యక్రమం వేడుకగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాల్లో స్వయంగా మొక్కలు నాటారు. అనంతరం గ్రామ ప్రజలకు పలు రకాల నీడనిచ్చే, పూల, పండ్ల, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడే యాద య్య, మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుంది. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి ఇంటింటికీ మొక్కలు నాటాలి. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని చెట్లుగా పెంచేంత వరకు సంరక్షించే బాధ్యత కూడా మనందరిపై ఉంది. గ్రామాన్ని పచ్చదనంతో నింపి, పరిశు భ్రమైన, ఆరోగ్య వంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం అని గ్రామ సర్పంచ్ యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి సంధ్యారాణి,ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు యాదయ్య, ఆంజనే యులు, రామచ ్ంద్రయ్య, పద్మమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యం..
# దళారులకు వరం..

- నకిలీ విత్తనాల విక్రయాలపై.. స్పందించని ఎమ్మెల్యే..
- వెంటనే నకిలీ ఎరువుల దందాకు అడ్డుకట్ట వేయండి..
- వ్యవసాయ, పోలీసు అధికారులకు బీఆర్ఎస్ వినతిపత్రం..

**పరిగి, జూలై 30 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలు జోరందుకున్నాయని, రైతులకు నాణ్యమైన ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం పరిగి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ర్యాలీగా వెళ్లి పరిగి వ్యవసాయ అధికారి, సబ్ ఇన్‌స్పెక్టర్, లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా రైతులకు సరిపడా డీఏపీ ఎరువులను అందుబాటులో ఉంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఆరోపించారు. ప్రభుత్వ చేతకానితనం, నిర్లక్ష్యం వల్లే మార్కెట్లో ఎరువుల కృత్రిమ కొరత ఏర్పడిందని, దాన్ని ఆసరాగా చేసుకుని దళారులు విజృంభిస్తూ నకిలీ డీఏపీ ఎరువులను అంటగడు







తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి సంపాదించిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఎరువులు నకిలీవని తేలడంతో రైతులు కన్నీరుమున్నీ రవుతున్నారని, దీనివల్ల పంట దిగుబడి దెబ్బతిని ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో రైతులు ఇంతలా అల్లాడుతుంటే స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే కనీసం స్పందించ కపోవడం దారుణమని, ప్రజాప్రతినిధిగా ఉండి రైతుల పక్షాన నిలవాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారని ఎద్దేవా చేశారు.

**- బీఆర్ఎస్ శ్రేణుల ప్రధాన డిమాండ్లు**

రైతులను ముంచే నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, విక్రయాల్లో పాల్గొంటున్న ముఠాలను తక్షణమే గుర్తించి వారిపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేయాలి. వ్యవసాయ శాఖ, పోలీసు శాఖలు వెంటనే రంగంలోకి దిగి పరిగి నియోజక వర్గ వ్యాప్తంగా నకిలీ ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. నాణ్యమైన ఎరువుల సరఫరా: దళారుల బారి నుంచి రైతులను కాపాడి, రైతులకు కావాల్సిన నాణ్యమైన డీఏపీ ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి తక్షణమే స్పందించకపోతే పరిగి వేదికగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడ తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతిని ధులు, సర్పంచ్లు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సి లర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన



- సర్పంచ్ హన్మయ్య,

**పరిగి, జూలై 30 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన చిట్టంపల్లి రామయ్య ఆకస్మిక మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య ద్వారా సమాచారం అందుకున్న పరిగి మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ హన్మయ్య తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తా మని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాధా మల్లేష్, వార్డు సభ్యులు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో 'మరుగు'న
# పడిన వసతులు..

- సరిపడా టాయిలెట్లు లేక విద్యార్థినుల నరకయాతన
- అందరికీ కలిపి రెండే మరుగుదొడ్లు
- క్యూలైన్లలో బాలికల అవస్థలు..
- బయటకెళ్తున్న బాలురు..
- అధికారుల నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల తీవ్ర ఆగ్రహం..

**పరిగి, జూలై 30 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ బడుల్లో మాత్రం విద్యార్థుల తలరాతలు మారడం లేదు. 'మన ఊరు – మన బడి', మౌలిక వసతుల కల్పన అంటూ అధికారులు కాగితాల్లో గొప్పలు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థులకు నిత్యం నరకం కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నం.2లో కనీస మౌలిక సదుపాయాలైన టాయిలెట్ల కొరత తీవ్రస్థాయికి చేరింది. పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు చదువుతుంటే.. ఉపాధ్యాయులకు విద్యార్థులకు కలిపి వినియోగంలో ఉన్నది రెండంటే రెండు టాయిలెట్స్ ఉండడం అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఈ పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులతో పాటు పదుల సంఖ్యలో ఉపాధ్యా యులు ఉన్నారు. వీరందరికీ కలిపి పాఠశాల ఆవరణలో కేవలం రెండే రెండు టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయి. అందులోనూ ఒకటి ఉపాధ్యాయు లకు, బాలికలకు సరిపోతుండగా.. మరొకటి నామమాత్రంగా మారింది.

**- క్యూలైన్లలో బాలికల నరకయాతన..**

రోజూ ఇంటర్వెల్ సమయం వచ్చిందంటే చాలు.. బాలికలు టాయిలెట్ ముందర సుదీర్ఘ క్యూ లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. సమయానికి టాయిలెట్ సౌకర్యం లేక తీవ్ర అసౌకర్యానికి, శారీరక ఇబ్బంది లకు గురవుతున్నామని విద్యార్థినులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

**- బహిరంగ మలమూత్ర విసర్జనే దిక్కు..**

ఇక బాలుర పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. పాఠశాలలో సరైన వసతి లేకపోవడంతో వారు సమీపంలోని మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలు, ముళ్లపొదల్లోకి వెళ్లాల్సి వస్తోంది. ఇది వారి ఆరోగ్యానికే కాకుండా భద్రతకూ ప్రమాదకరంగా మారింది.

**- అధికారుల తీరుపై తల్లిదండ్రుల మండిపాటు..**

మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారుల వరకు అందరికీ సమస్యపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా.. ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన





పోలేదు. అధికారుల ఉదాసీనత, బాధ్యతారాహిత్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని సర్కారు బడికి పంపితే.. కనీస టాయిలెట్ వసతి కూడా కల్పించకపోవడం సిగ్గుచేటు. అధికారులు తమ పిల్లలనైతే ఇలాంటి బడులకు పంపుతారా.. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు నిద్రమత్తు వీడి స్పందించాలి.

**- వెంటనే నూతన టాయిలెట్లు నిర్మించాలి..**

పాఠశాలలో నెలకొన్న ఈ తీవ్ర సమస్య వల్ల విద్యార్థుల హాజరుపై కూడా ప్రభావం పడుతోందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, సుమారు 400 మంది విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినన్ని అధునాతన టాయిలెట్లను నిర్మించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వీడకపోతే విద్యాశాఖ అధికారుల తీరుకు నిరసనగా పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఆకలి తగ్గిందా.. ఏమీ తినాలనిపించడం లేదా.. అందుకు కారణాలు ఇవే..

ఆకలి తగ్గిపోవడం అంటే చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందక బరువు తగ్గడం, బలహీనత, అలసట వంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు అనారోగ్యం, ఒత్తిడి లేదా జీవనశైలి కారణంగా ఆకలి తగ్గుతుంది. అయితే కొన్ని సులభమైన అలవాట్లను పాటించడం ద్వారా ఆకలిని సహజంగా పెంచుకోవచ్చు. ఒకవేళ ఆకలి రెండు వారాలకు పైగా తగ్గిపోవడం లేదా అనుకోకుండా బరువు తగ్గడం కొనసాగితే వైద్యులను తప్పనిసరిగా సంప్రదించాలి. ఆకలి అవకపోయినా భోజన సమయాలను ముందుగానే నిర్ణయించుకోవడం మంచిది. ప్రతిరోజూ ఒకే సమయానికి తినే అలవాటు చేసుకుంటే శరీరం క్రమంగా ఆ సమయానికి ఆకలిని కలిగిస్తుంది. ముఖ్యంగా పనుల్లో బిజీగా ఉండేవారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఒకేసారి మూడు పెద్ద భోజనాలు చేయడం కష్టంగా అనిపిస్తే, రోజుకు ఐదు లేదా ఆరు చిన్న చిన్న భోజనాలుగా విభజించి తీసుకోవచ్చు. ఇలా తినడం వల్ల పొట్టపై భారం పడకుండా అవసరమైన పోషకాలు అందుతాయి. ఆకలి పెరిగిన తర్వాత మళ్లీ సాధారణ భోజన విధానానికి మారవచ్చు.వ్యాయామం చేయాలి..క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా ఆకలిని పెంచడంలో సహాయపడుతుంది. వ్యాయామం వల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగిస్తుంది. దీంతో శరీరానికి మళ్లీ శక్తి అవసరమై సహజంగానే ఆకలి పెరుగుతుంది. అయితే ఈ ప్రభావం కనిపించడానికి కొన్ని రోజులు పడుతుంది. ఆకలి లేకపోయినా శరీరానికి తగిన కేలరీలు అందేలా చూడాలి. అలాంటి సమయంలో ప్రోటీన్, కేలరీలు అధికంగా ఉండే పానీయాలు లేదా స్మూతీలు తీసుకోవడం ద్వారా శక్తి అవసరాలను కొంతవరకు తీర్చుకోవచ్చు. ఒంటరిగా తినడం కంటే



కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో కలిసి భోజనం చేయడం వల్ల ఎక్కువగా తినాలనే ఆసక్తి కలుగుతుంది. మంచి వాతావరణంలో భోజనం చేయడం కూడా ఆకలిని పెంచడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఆకలి తక్కువగా ఉన్నవారు తాత్కాలికంగా అధిక ఫైబర్ ఆహారాన్ని పరిమితంగా తీసుకుని, పోషకాలు అధికంగా ఉండే ఇతర ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వవచ్చు. అయితే ఫైబర్‌ను పూర్తిగా మానేయకూడదు, ఎందుకంటే అది జీర్ణ ఆరోగ్యానికి అవసరం.
జంక్ ఫుడ్‌ను మానేయాలి..ఆకలి తక్కువగా ఉన్నవారు చిప్స్, ఐస్‌క్రీమ్ వంటి పోషకాలు తక్కువగా ఉండే ఆహారాల కంటే ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆహారాలను ఎంచుకోవాలి. గుడ్లు, పాలు, పెరుగు, పప్పులు, చేపలు, చికెన్ వంటి ఆహారాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. అల్లం, జీలకర్ర, మిరియాలు, దాల్చిన చెక్క వంటి కొన్ని సుగంధ ద్రవ్యాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని వంటల్లో ఉపయోగించడం వల్ల ఆహారం రుచిగా ఉండటంతోపాటు తినాలనే ఆసక్తి కూడా పెరుగుతుంది. భోజనానికి ముందు లేదా భోజనం చేసే సమయంలో ఎక్కువగా నీరు తాగితే కడుపు త్వరగా నిండిన భావన కలిగి తక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది.

# మళ్లీ ఒకేసారి.. వచ్చేనెల రేషన్ దుకాణాల్లో మూడు నెలల బియ్యం పంపిణీ

హైదరాబాద్ సిటీ: రేషన్ లబ్ధిదారులకు మళ్లీ మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా అందనుంది. ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు కలిపి ఒకేసారి బియ్యం పంపిణీ చేయనున్నాయి. డీలర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేస్తూ.. కార్డుదారుల సంఖ్యను తెలియజేస్తే నెలాఖరులోగా బియ్యం మొత్తాన్ని సరఫరా చేస్తామని తెలిపాయి. గ్రేటర్‌లోని హైదరాబాద్ జిల్లాలో 8,42,348, రంగారెడ్డిలో 6,72,909, మేడ్చల్‌లో 6,53,801 కార్డులున్నాయి. ఇందులో భాగంగా మూడు జిల్లాల్లో నెలకు సుమారు 39,75,0277 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. అలాగే చక్కెర, గోధుమలను కూడా అందజేస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటికే ఒకసారి మూడు (ఏప్రిల్, మే, జూన్) నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకే విడతలో సరఫరా చేశారు. అయితే, ఈ-పాస్ యంత్రం మొరాయించడంతో కొందరు రోజుల తరబడి తిరిగారు. ఈ తరుణంలో క్షేత్రస్థాయిలో



ఏర్పడిన ఈ సమస్యలన్నింటినీ తెలుసుకున్న అధికారులు.. లబ్ధిదారుల వేలిముద్రలు, ఐరిస్ నమోదులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తున్నారు.. ఒక్కో కార్డుదారుడికి 5 నిమిషాల్లోపే ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మూడు నెలల కోటాకు సంబంధించిన బియ్యం ఒకేసారి పంపిణీతో అందుకు తగ్గట్టుగా నిల్వలు చేసేందుకు సరిపడా గదులు లేవని చేస్తున్నారు. గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల్లో పలు రేషన్ దుకాణాలు చిన్నపాటి గదుల్లో నిర్వహిస్తుండడమే కారణంగా నిలుస్తోంది. గత వేసవిలో మూడు నెలల బియ్యం ఒకేసారి సరఫరా చేయడంతో వాటిని భద్రపరిచి లబ్ధిదారులకు ఇచ్చేందుకు డీలర్లు ఇబ్బందులు పడ్డారు. తాజాగా మళ్లీ మూడునెలల సరుకు ఒకేసారి వస్తుండడంతో కార్డుల సంఖ్య ఎక్కువ ఉన్న డీలర్లు ఆందోళన చెందుతున్నారు. వచ్చిన నిల్వలను ఎక్కడ భద్రపరచాలని సతమతమవుతున్నారు. ఈ క్రమంలో కొందరు తమ ఇళ్లలోనే నిల్వలను ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారులు పదిరోజుల్లో విడతల వారీగా బియ్యం సరఫరా చేస్తే బాగుంటుందని వారు కోరుతున్నారు. గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో రేషన్ ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఈ-కేవైసీ) ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. రెండు నెలలుగా ఇది కొనసాగుతున్నప్పటికీ కొంతమంది ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జూలై 31లోపు కచ్చితంగా చేసుకోవాలని అధికారులు నిబంధనలు విధించడంతో లబ్ధిదారులు పరేషాన్ అవుతున్నారు. ఆధార్ అప్‌డేట్ అయిన తర్వాతే ఈ-పాస్ యంత్రంలో వేలిముద్రలు, ఐరిష్ నమోదు అవుతాయని చెబుతుండడంతో హైరానా పడుతున్నారు. మీ సేవా కేంద్రాల్లో సాంకేతిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ-కేవైసీ గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో 80 శాతం, రంగారెడ్డిలో 76, మేడ్చల్‌లో 78 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు తెలిసింది.

## 2028 వరకు టిమ్స్ ఆస్పత్రి పనులు పూర్తి చేయొద్దని రేవంత్ రెడ్డి చెప్పాడా..?

హైదరాబాద్ :మా కంటోన్మెంట్ వన్ టైమ్ ఎమ్మెల్యేకు ప్రతీ దాంట్లో కమీషన్లు కావాలని .. తిరుమలగిరి చెరువు పని మేము మొదలుపెడితే, అక్కడికి ఈయన వెళ్లగానే పని ఆగిపోయిందన్నారు బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ ఆరోపి ంచారు. మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లా డుతూ.. మేము కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మేము నిర్మించి లబ్ధిదారులకు అంది ంచినం. కానీ వాటిని ఆపేసి ఉన్నవాళ్లను ఖాళీ చేసి అమ్ముకొని.. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి ఇయ్యాలి కానీ ప్రైవేట్ గార్డెన్స్‌లో ఫంక్షన్లలో దొంగగా పోయి పంచుకుంటున్నరు.. అమ్ముకుంటున్నా రు.6 వేల ఇందిరమ్మ ఇళ్లు ఏమైనా చేస్తావా..? అంటే అక్కడ కూడా కమీషన్ తీసుకొని 157/1 జాగ ాను కూడా గాలికొదిలేసినవన్నారు మన్నె క్రిషా ంక్. బొల్లారం నుంచి గాంధీ ఆస్పత్రికి పోత రు.. అది ఫుల్ ఉంటే ఉస్మానియా ఆస్పత్రికి పోతరు. శామీర్‌పేట్ నుంచి, మేడ్చల్ నుంచి పోతరు.. ఇవేవీ అవసరం లేకుండా కేసీఆర్ హైదరాబాద్ నగర విస్తీర్ణం ఎక్కువుంటుంది కాబట్టి నిరుపేద ప్రజలకు ఉపయోగపడేట్టు ఉచిత వైద్యం కోసం బాహుబలి సినిమాలో మాహిష్మతి



సామ్రాజ్యంలాగా నిర్మించిన అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి ఇంతవరకు ఎందుకు పూర్తి అవ్వడంలేదు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్వయంగా టిమ్స్ ఆసుపత్రి పనులు 90% పూర్తయ్యాయని చెప్పాడు. 2028 వరకు పనులు పూర్తి చేయకూడదని నీకు రేవంత్ రెడ్డి చెప్పాడా..? అని మన్నె క్రిషాంక్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 90% పనులు పూర్తి చేసిన టిమ్స్ ఆసుపత్రి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి అవ్వలేదో కాం గ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పోలీసులు కూడా మేము ఇక్కడి అనుమతి లేకు ండా రావొద్దని అంటున్నారు. ఇది ప్రజల కోస ం కట్టించిన కూడా నేను చెప్తున్నా, మళ్ళీ వచ్చేది జాగ్రత్తగా ఉండండని హెచ్చరించారు.

## భాగ్యనగరంలో భారీ వర్షాలు.. ట్రాఫిక్ పోలీసుల కీలక సూచనలు

హైదరాబాద్, జులై 29 : హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలనే ఉద్దేశంతో ఐటీ కంపెనీలకు ప్రత్యేక సూచనలు చేశారు. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 3:30 గంటల నుంచి దశలవారీగా ఉద్యోగులకు ఎర్లీ లాగౌట్ ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఒకేసారి



వేలాది మంది ఉద్యోగులు కార్యాలయాల నుంచి బయటకు రావడం వల్ల ప్రధాన రహదారులపై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ఉద్యోగులను విడతలవారీగా కార్యాలయాల నుంచి పంపించాలని కంపెనీలను కోరారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఒకేసారి భారీగా వాహనాలు రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ మరింత స్తంభించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఉద్యోగుల భద్రతతో పాటు నగరంలోని ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. అలాగే సంస్థలు తమ ఉద్యోగులకు ఎర్లీ లాగౌట్ ఇచ్చే సమయాలను ముందుగానే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయాలని సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ నిర్వహణను సమర్థంగా చేపట్టేందుకు వీలు అవుతుందని తెలిపారు. వర్షాల సమయంలో అత్యవసర ప్రయాణాలు మినహా అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని చెప్పుకొచ్చారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలను క్రమం తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని నగరవాసులకు అధికారులు సూచించారు.

# సీసీ కెమెరాలు, సెక్యూరిటీ లేడీస్ హాస్టల్స్ కోసం పోలీసుల 'ప్రాజెక్ట్ సేఫ్ స్టే'


హైదరాబాద్: ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం భాగ్యన గరానికి వచ్చే మహిళలు, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ హైదరాబాద్ సిటీ పోలీస్ కీలక ముందడుగు వేసింది. యువతులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలకు స్వస్తి పలికి, అమ్మాయిల భద్రతకై మేమున్నామంటూ భాగ్యనగర పోలీసులు సరికొత్తగా 'సేఫ్ స్టే' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంతకీ అధికారులు చేపడుతున్న ఈ కార్యక్రమ విశేషాలేంటి, దీని ద్వారా ఎలాంటి ప్రయోజనాలుంటాయి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. మహిళలు, విద్యార్థినుల భద్రతే లక్ష్యంగా : హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న మహిళా హాస్టళ్లు, పీజీ వసతి గృహాల్లో రక్షణ ప్రమాణాలను మరింత పటిష్టం చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ 'సేఫ్ స్టే' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులో భాగంగా విడుదల చేసిన సురక్ష నివాస్ 1.0 బ్రోచర్ ద్వారా వసతి గృహాల నిర్వాహకులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని ప్రతీ లేడీస్ హాస్టల్ కచ్చితంగా లోకల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు నమోదు




చేసుకోవాలనే నిబంధనను తెచ్చారు. రాజధాని మహానగరం ఐటీ, ఎడ్యుకేషన్ హబ్‌గా దూసుకుపోతుండటంతో దేశం నలుమూలల నుంచి వేలాది మంది మహిళలు, విద్యార్థినులు ఇక్కడికి వస్తున్నారు. వీరిలో అత్యధికులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మహిళా హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్ వసతి గృహాల్లో నివసిస్తున్నారు. అయితే ఈ వసతి గృహాల్లో సరైన భద్రతా ప్రమాణాలు లేకపోవడం, నిర్వాహకుల వివరాలు సరిగ్గా అందుబాటులో ఉండకపోవడం వంటి అంశాలపై పోలీసుల దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మహిళల రక్షణే తొలి ప్రాధాన్యంగా భావించిన హైదరాబాద్ సిటీ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థలతో కలిసి "ప్రాజెక్ట్ సేఫ్ స్టే" అనే కార్యక్రమాన్ని రూపొందిం చింది. కఠిన నిబంధనలు రూపొందించిన పోలీసులు : ఇటీవల పోలీసులు నిర్వహించిన విస్తృత సర్వేలో వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలకు సంబంధించి కొన్ని దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగు చూశాయి. నగరంలోని వందలాది మహిళా హాస్టళ్లలో తనిఖీలు చేపట్టగా కేవలం అతి తక్కువ శాతం హాస్టళ్లలోనే కనీస భద్రతా నిబంధనలు పాటిస్తున్నట్లు తేలింది. చాలా చోట్ల సీసీటీవీ కెమెరాలు లేకపోవడం, సెక్యూరిటీ గార్డుల కొరత, సరైన రిజిస్టర్‌లు నిర్వహించకపోవడం వంటి తీవ్రమైన లోపాలను గుర్తించారు. ఈ సమస్యలను తక్షణమే సరిదిద్ది మహిళలకు వంద శాతం సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పోలీసులు ఈ కఠిన నిబంధనలను తీసుకొచ్చారు. వివిధ ప్రాంతాలనుంచి నగరానికి వస్తున్న మహిళలను సురక్షితంగా చూసుకుంటున్నారన్న భరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సజ్జనార్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు : నివాస ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భవనాలను సమూహంగా అద్దెకు తీసుకుని హాస్టళ్ల రూపంలో నడపడం ఒక వ్యాపార లావాదేవీ కిందికే వస్తుందని అధికారులు గుర్తుచేశారు. నిర్వాహకులు కేవలం లాభాపేక్షతోనే కాకుండా అక్కడ ఉండే మహిళల ప్రాణాలకు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించేలా బాధ్యతతో వ్యవహరించాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. భవిష్యత్తులో హాస్టళ్ల పర్యవేక్షణను మరింత సులభతరం చేసేందుకు మహిళల అత్యవసర సహాయం కోసం ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రతీ హాస్టల్‌ను ఒక సురక్షిత నివాసంగా మార్చడమే ధ్యేయంగా ప్రారంభమైన సేఫ్ స్టే ప్రాజెక్ట్ నగరానికి వచ్చే మహిళల్లో, వారి కుటుంబ సభ్యుల్లో సరికొత్త ధీమాను నింపుతోంది.

## ఉదయ్ కృష్ణారెడ్డిని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరు హాజరుపరిచారు. ఇందుకోసం వైద్య పరీక్షల కోసం అత్తాపూర్ పీఎస్ నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఉదయ్‌కృష్ణారెడ్డిని ఉప్పర్‌పల్లి కోర్టులో ప్రవేశ పెట్టారు. ఇప్పటికే పోలీసులు బాధితురాలి వాంగ్మూలం నమోదు చేశారు. ఇంటిని పరిశీలించిన పోలీసులు : అంతకు ముందు ఉదయం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం ఉదయ్ కృష్ణారెడ్డిని అశోక్‌నగర్‌కు పోలీసులు తీసుకువచ్చారు. అశోక్‌నగర్ స్టీల్ బ్రిడ్జ్ పిల్లర్ నంబర్ 25 పరి సరాల్లో అద్దెకు ఉన్న ఇంటిని పరిశీలించారు. హైకోర్టులో విచారణ : మరోవైపు తనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి వేసిన



పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. బాధితురాలికి నోటీసు ఇవ్వాల్సి ఉందని పీపీ పల్లె నాగేశ్వర్‌రావు కోర్టుకు తెలిపారు. బాధితురాలికి నోటీసు ఇవ్వాలని పల్లె నాగేశ్వర్‌రావును న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం విచారణను మరోసారి నాలుగు వారాలకు వాయిదా వేసింది. అసలేం జరిగింది : ఈ నెల 18న తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన రోజే మహిళా ట్రైనీ ఐపీఎస్‌కి డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. అందులో ఆమె మెడపై, గొంతు నులిమినట్లు గాయాల ఆనవాళ్లను గుర్తించారు. బాధితురాలి చెంప భాగంలో కమిలిన గాయాలు, ఎడమకాలు చర్మంపై గాయం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. హైదరాబాద్ శివారులో మంగళవారం ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అత్తాపూర్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మొదటగా ఆయన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు 4 బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా చార్మినార్ మహిళా పోలీస్?స్టేషన్ సీఐ జ్యోత్స్న, కేసు పర్యవేక్షణ అధికారిగా మహిళా భద్రత విభాగం డీసీపీ లావణ్యను నియమించారు. కేసును పారదర్శకంగా దర్యాప్తు చరాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.


## వన్యప్రాణిని చంపిన 17 మంది వేటగాళ్లకు రిమాండ్

అచ్చంపేటరూరల్ : అటవీ వన్యప్రాణి సాంబార్ జింకను చంపి, తిన్న కేసుల్లో 17 మందికి న్యాయ స్థానం రిమాండ్ విధించింది. మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పద్మారం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పీర్ల దేవుని చెలక అటవీ ప్రాంతంలో పద్మారం, గోనబోయిన పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు వన్య ప్రాణి సాంబార్ జింకను చంపారు. అనంతరం జింక మాంసాన్ని వండుకుని తిన్నారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు విచారణ జరిపి అధారాలు సేకరించిందని జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తెలిపారు. ఆధారాల ప్రకారం17 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసి, బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచినట్లు వివరించారు. వారికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతూ కల్వకుర్తి సబ్‌జైలుకు తరలించాలని ఆదేశించిందని వెల్లడించారు.



## ముందస్తుగా గుర్తిద్దాం.. క్యాన్సర్‌ను జయిద్దాం

సిద్దిపేట: వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయించుకోవడం కంటే, రాకముందే గుర్తించి నివారించుకోవడం ఉత్తమ మార్గం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రారంభ దశలో గుర్తింపే క్యాన్సర్‌పై విజయానికి కీలకం అన్నారు. సిద్ధిపేటలోని విపంచి ఆడిటోరియంలో సింధూ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న 2 రోజుల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యం కంటే గొప్ప సంపద మరొకటి లేదని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే గుర్తించి నివారించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభ దశలో గుర్తిస్తే అనేక రకాల క్యాన్సర్లను పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. కేన్సర్ వ్యాధితో కుటుంబాలు అన్ని రకాలుగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లు క్యాన్సర్ కేసుల పెరుగుదలకు కారణమవుతున్నాయి అన్నారు. ఈ శిబిరంలో నిర్వహిస్తున్న మామోగ్రామ్, పాప్ స్మియర్ వంటి పరీక్షలు సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చవుతాయని, ఇక్కడ మాత్రం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరీశ్ రావు కోరారు.



# బీఆర్ఎస్‌కు అస్త్రంగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లు

హైదరాబాద్ :తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లపై పోరు సాగిస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సంగ్రామ సదస్సుకు సన్నాహాలు చేస్తోంది. రైతు, యువ సంగ్రామ సదస్సులు పూర్తైన నేపథ్యంలో చేవెళ్ల వేదికగా ఎస్సీలకు, నాడు హస్తం పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు సిద్ధమైంది. బీఆర్ఎస్‌లోని ఎస్సీ నేతలతో త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ సమావేశమై సదస్సు విషయంపై నిర్ణయం తీసుకోనున్నారు. డిక్లరే షన్లలో ఇచ్చిన హామీలపై : 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వివిధ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లనే బీఆర్ఎస ఇప్పుడు రాజకీయ అస్త్రంగా మలుచుకుంటోంది. ఎన్నికల ముందు రైతులు, యువత, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు తదితర వర్గాలకు ప్రత్యేక డిక్లరేషన్ల రూపంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షం కార్యాచరణను ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో



అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా డిక్లరేషన్లలోని కీలక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు వివరించాలనే : కాంగ్రెస్ పార్టీ ఏ వేదికలపై ఆయా డిక్లరేషన్లను ప్రకటించిందో, అదే ప్రాంతాల్లో "సంగ్రామ సదస్సులు" నిర్వహించాలని గులాబీ అధినాయకత్వం నిర్ణయించింది. ఆ వర్గాలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ అమలులో జరిగిన జాప్యం, వైఫల్యాలను ప్రజలకు వివరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీంతో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఇరుకున పెట్టడంతో పాటు ఆయా వర్గాల్లో మళ్లీ తమ పట్టు పెంచుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది. అంచనాలకు మించి విజయవం తమైన సదస్సులు : ఇప్పటికే వరంగల్ జిల్లా కేంద్రం వేదికగా రైతు సంగ్రామ సదస్సును నిర్వహించిన బీఆర్?ఎస్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసింది. యువ సంగ్రామ సదస్సు నిర్వహించి యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేసింది. ఈ రెండు సదస్సులు పార్టీ అయ్యాయని బీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందనే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగామని పార్టీ నేతలు చెబుతున్నారు. రైతులు, యువత నుంచి మంచి స్పందన లభించిందని ఈ సదస్సులకు భారీగా హాజరైన ప్రజలు, యువత ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎస్సీ డిక్లరేషన్?పై సదస్సు చేవెళ్లలోనే : మిగతా డిక్లరేషన్లపైనా వరుసగా కార్యాచరణ రూపొందిస్తోంది. తదుపరి ఎస్సీ సంగ్రామ సదస్సుపై పార్టీ దృష్టి సారించింది. చేవెళ్లలోనే ఈ సదస్సును నిర్వహించాలని నిర్ణయించారు. ఎస్సీలకు కాంగ్రెస్ ప్రకటించిన హామీల అమలు, సంక్షేమ పథకాల పరిస్థితి, రిజర్వేషన్లు, ఉపాధి, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. ఎస్సీ సంగ్రామ సదస్సు ఏర్పాట్లపై త్వరలోనే పార్టీ ఎస్సీ నేతలతో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమావేశం కానున్నారు. సదస్సు తేదీ, వేదిక, నిర్వహణ ఏర్పాట్లపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.



ద

## ఆ డైరెక్టర్ నన్ను వద్దు అన్నాడు..

ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి ఇటీవలే మా ఇంటి బంగారం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోనూ అదరగొడుతుంది. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో తన సినీ రంగ ప్రవేశం, తొలి అడుగుల గురించి కీలక విషయాలను పంచుకున్నారు. ఆమె తల్లి అప్పటికే ఒక పబ్లిక్ పర్సన్ కావడంతో, నందిని రెడ్డి సినీ రంగ ప్రవేశం పెద్ద ఆశ్చర్యమేమీ కాదని ఆమె పేర్కొన్నారు. అయితే, కృష్ణవంశీ టీమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాతే అసలైన సవాళ్లు ఎదురయ్యాయని ఆమె వివరించారు. దర్శకుడు కృష్ణవంశీ మొదట ఆమెను తన అసిస్టెంట్ డైరెక్టర్‌గా తీసుకోవడానికి నిరాకరించిన విషయాన్ని బయటపెట్టారు. కృష్ణవంశీ తనను వద్దనడానికి కారణం తాను ఒక అమ్మాయి కావడం అని నందిని రెడ్డి తెలిపారు. అసిస్టెంట్ డైరెక్టర్ల టీమ్ లో సాధారణంగా కుర్రాళ్ళు ఉంటారని, షూటింగ్‌ల సమయంలో ఒకే రూంలో బస చేయడం, ఎండలో కష్టపడటం, రాత్రి ప్రయాణాలు వంటివి ఒక మహిళకు ఇబ్బందికరంగా ఉండవచ్చని ఆయన భావించినట్లు చెప్పారు నందిని. రసూల్ అనే అసిస్టెంట్ ద్వారా ఈ విషయం తనకు తెలిసిందని, కృష్ణవంశీ “వద్దు” అన్నారని తెలిపారు. ఈ నిరాకరణతో నిరాశపడకుండా.. నందిని రెడ్డి కన్నడ సినిమా పరిశ్రమలో ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు. సందీప్ చౌతా ద్వారా ఒక కన్నడ దర్శకుడు ఆమెకు అవకాశం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఆ సమయంలోనే ఆమెకు నటి రమ్యకృష్ణ పరిచయం అయ్యారని.. బెంగళూరు వెళ్లే ప్రణాళిక గురించి నందిని రెడ్డి చెప్పగా, రమ్యకృష్ణ ఆశ్చర్యపోయి, కన్నడ రానప్పుడు అక్కడికి ఎందుకు వెళ్తున్నావని, కృష్ణవంశీని మళ్ళీ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.అప్పటికి కృష్ణవంశీ, రమ్యకృష్ణ ప్రేమలో ఉన్నారని, రమ్యకృష్ణ వెంటనే కృష్ణవంశీకి ఫోన్ చేసి “అతన్ని టార్చర్” చేసి, నందిని రెడ్డికి అవకాశం ఇవ్వమని ఒత్తిడి చేశారని నందిని రెడ్డి వెల్లడించారు. ఈ సంఘటన చంద్రలేఖ సినిమాకు ముందే జరిగిందని, ఆ సినిమానే తన మొదటి చిత్రమని ఆమె పేర్కొన్నారు. కృష్ణవంశీ నందిని రెడ్డిని చంద్రలేఖ సినిమాకు పబ్లిసిటీ ఇన్-ఛార్జ్‌గా నియమించారు. ఆనాడే, తనను కసురుకుంటూ తీసుకున్న కృష్ణవంశీ, తాను మానేసినప్పుడు బాధపడే స్థాయికి తన పనితీరును తీసుకెళ్లాలని నందిని రెడ్డి ఛాలెంజ్ చేసుకున్నారు. ఖడ్గం సినిమా సమయానికి ఆమె కృష్ణవంశీ టీమ్ నుంచి వైదొలిగారు. అనూహ్యంగా, కొంతకాలానికి కృష్ణవంశీ ఆమెకు ఫోన్ చేసి, కొత్త అసిస్టెంట్లతో ఇబ్బంది పడుతున్నానని, వచ్చి సహాయం చేయమని కోరారు. లొకేషన్‌కు వెళ్లి, కొత్త అసిస్టెంట్లకు ఆయనకు ఏం కావాలో వివరించి, ట్రైనింగ్ ఇవ్వడంలో నందిని రెడ్డి సహాయపడ్డారు. అలా కృష్ణవంశీతో ఆమె ప్రయాణం కొనసాగింది. తర్వాత కృష్ణవంశీనే ఆమెను సురేష్ బాబుకు పరిచయం చేయగా, ఆమె కెరీర్ అలా మొదలైంది వరకు సాగిందని వివరించారు. సినీ పరిశ్రమకు ముందు నందిని రెడ్డి ఒక మంచి క్రికెట్ ప్లేయర్ అని, అప్పట్లో మహిళా క్రికెట్‌కు ప్రస్తుతం ఉన్నంత గుర్తింపు లేకపోవడంతో ఆ మార్గంలో కెరీర్‌ను కొనసాగించలేదని తెలిపారు. చిన్నతనం నుండి

## బిగ్ బాస్10లో క్రేజీ బ్యూటీ..!

బిగ్ బాస్ సీజన్ 10 త్వరలోనే ప్రారంభం కానుంది. మరికొద్ది రోజుల్లో బిగ్ బాస్ సీజన్ 10 గురించి అప్డేట్స్ రానున్నాయి. ఇప్పటికే బిగ్ బాస్ సీజన్ 10పై ఆడియన్స్ లో ఆసక్తి పెరిగింది. ఇప్పటివరకు తొమ్మిది సీజన్ పూర్తి చేసుకున్న బిగ్ బాస్ 10కు రెడీ అవుతుంది.త్వరలో ప్రారంభంకానున్న బిగ్ బాస్ కోసం ప్రేక్షకులంతా ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 9 సీజన్స్ పూర్తి చేసుకున్న బిగ్ బాస్ రియాలిటీ గేమ్ షో ఇప్పుడు సీజన్ 10 రెడీ అయ్యింది. గత సీజన్స్ కు మించి ఈ సీజన్ 10 ఉండేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.. ఇప్పటికే బిగ్ బాస్ 10తో పాటు అగ్నిపరీక్ష 2 కూడా ఉంటుందని అనౌన్స్ చేశారు. సెలబ్రెటీలతో పాటు సామాన్యులు కూడా ఈ సారి బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. సీజన్ 9లో చాలా సామాన్యులకు కూడా పెద్ద పీట వేశారు. అగ్నిపరీక్ష ద్వారా కామన్ పీపుల్ ను సెలక్ట్ చేసి హౌస్ లోకి పంపించారు. ఈసారి కూడా హౌస్ లోకి కామన్ పీపుల్ ను అగ్నిపరీక్ష ద్వారా ఫిల్టర్ చేసి హౌస్ లోకి పంపనున్నారు. ఈసారి హౌస్ లోకి ఎవరు ఎవరు వెళ్లనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈసారి బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్ళేది వీరే అని కొన్ని పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈసారి బిగ్ బాస్ హౌస్ లోకి చాలా మంది తెలిసిన మొఖాలే వెళ్తున్నాయని తెలుస్తుంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పేర్ల ప్రకారం.ఇదిలా ఉంటే ఇప్పుడు సీజన్ 10 పై ఉత్కంఠ మొదలైంది.ఈసారి హౌస్ లోకి ఎవరు ఎవరు వెళ్లనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈసారి బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్ళేది వీరే అని కొన్ని పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈసారి బిగ్ బాస్ హౌస్ లోకి చాలా మంది తెలిసిన మొఖాలే వెళ్తున్నాయని తెలుస్తుంది. సోష ఈ అమ్మడికి మంచి క్రేజ్ ఉంది. పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి ఆకట్టుకుంది. ఆమె ఎవరో కాదు నటి సోనియా సింగ్. సోనియా సింగ్ చాలా మంది తెలిసిన పేరే.. ఈ అమ్మడు చాలా షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది. తల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పేర్ల ప్రకారం.ఎక్స్ ప్రెస్ హరి, తేజస్విని, మంగ్లీ, యాంకర్ నిఖిల్, ఇన్ఫ్లూయెన్సర్ నందు, రమణ, నటుడు ప్రభాకర్ లేదా ఆయన కుమారుడు వంటి వారు రాబోతున్నట్టు ప్రచారం జరుగుతుంది. వీరితో పాటు ఓ నటి కూడా హౌస్ లోకి ఎంట్రీ ఇస్తుందని తెలుస్తుంది. ఇండస్ట్రీలో ఆమె క్రేజీ నటి. సోషల్ మీడియాలో మంచి క్రేజ్ తెచ్చుకుంది. అలాగే పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటించి మెప్పించింది. నెట్టింట ఈ అమ్మడికి మంచి క్రేజ్ ఉంది. పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి ఆకట్టుకుంది. ఆమె ఎవరో కాదు నటి సోనియా సింగ్. సోనియా సింగ్ చాలా మంది తెలిసిన పేరే.. ఈ అమ్మడు చాలా షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది. తన ప్రియుడు సిద్ధూతో కలిసి ఆమె చాలా షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది. అలాగే సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన విరూపాక్ష సినిమాలో కీలక పాత్రలో నటించి మెప్పించింది. ఈ సినిమాతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. అలాగే మరికొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లోనూ నటించింది. ఇటీవలే నాగబంధం సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ 10లోకి అడుగుపెట్టనుంది టాక్ వినిపిస్తుంది.





## ఇలాంటి లవ్‌స్టోరీల కోసం చాలా ఎదురుచూశా

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, తెలుగమ్మాయి శ్రీ గౌరి ప్రియ జంటగా నటించిన చిత్రం ‘చెన్నై లవ్ స్టోరీ’. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం మంగళవారం (జులై 28) సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా నాగ చైతన్య మాట్లాడుతూ.. ‘కిరణ్ అబ్బవరంకు ముందు కంగ్రాట్స్.. మీ సక్సెస్‌ను సెలబ్రేట్ చేయడం నాకు ఆనందంగా ఉంది.. సాయి రాజేష్ నాకు ట్రైలర్ రిలీజ్ ముందే ఫోన్ చేసారు కానీ వేరే కమిట్‌మెంట్‌లో ఉన్నందుకు రాలేదు. లవ్ స్టోరీస్ అంటే నాకు పిచ్చి.. ఒక టైమ్‌లో కోవిడ్ తర్వాత లవ్ స్టోరీస్ తగ్గిపోతున్నాయని భయమేసింది. మెల్లగా మళ్ళీ ఆ ట్రెండ్ స్టార్ట్ అయింది. చెన్నై లవ్ స్టోరీతో కల్ట్ ఇచ్చారు. నెంబర్స్ ఆఫ్ లవ్ స్టోరీస్ చూసేసాం.. కాస్ట్ రిలీజియన్ అన్నీ చూసాం.. కానీ ఒక పెళ్లైన తర్వాత స్టోరీ ఏంటి, హార్ట్ బ్రేక్ తర్వాత స్టోరీ ఏంటనే ఎన్నో ఉంటాయి. ఇప్పుడు జనరేషన్‌కు అవే కనెక్ట్ అవుతున్నాయి. నాలుగు గోడల మధ్య ఒక కపుల్ మధ్య జరిగే హై అండ్ లోస్ ఎవరూ టచ్ చేయట్లేదు. అలాంటిది చెన్నై లవ్ స్టోరీ వచ్చింది. రైటింగ్‌లో చాలా మెచ్యూరిటీ ఉంది.. ఇంత ప్యూరిటీ ఉన్న కథను రాసి మరో దర్శకుడికి ఈ కథను ఇచ్చినందుకు సాయిరాజేష్ చాలా గ్రేట్.. దానికి హ్యాట్సాఫ్. బేబీ టైమ్‌లో రవి నంబూరి హెల్ప్ చేసాడని ఇప్పుడు లైఫ్ ఇచ్చాడు రాజేష్. ఇలాంటి మెచ్యూర్ టాపిక్, కాంప్లెక్స్ సీన్స్ ఇలాంటి ఎమోషన్స్ ప్రజెంట్ చేయడం, చాలా గ్రౌండ్ లెవల్‌లో చేయడం అనేది చాలా బాగుంది’.‘ూఖచీ సినిమాను గ్రౌండ్ లెవల్ ఆడియన్స్‌కు తీసుకెళ్లడంలో ఎక్స్‌పర్ట్. తండేల్ టైమ్‌లో చందూ, వాసులతో కూడా చెప్పాను నేను ూఖచీ సపోర్ట్ తీసుకుందాం అని. కిరణ్ అబ్బవరంను క సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో చూసి బాధ పడ్డాను ఎందుకు అన్ని కష్టాలో అని. కానీ అవన్నీ దాటుకుని ఈరోజు కిరణ్ అంటే ఓ బ్రాండ్‌లా నిలబడ్డాడు. గౌరీ నాకు లవ్ స్టోరీతో పరిచయం.. ఇప్పుడు ఇలాంటి క్యారెక్టర్ ఒప్పుకుని

## ఆ రెండు బ్లాక్ బస్టర్ సినిమాలు మిస్ అయ్యాయి.



హీరో సుమంత్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన తాజా చిత్రం న్యూతన్స్ థర్డ్ లా అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, సినీ కెరీర్, కీలక చిత్రాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. తాను ఒక ఇంట్రోవర్ట్ అని, ఇది కాలక్రమేణా మరింతగా బలపడిందని ఆయన పేర్కొన్నారు. పది, ఇరవై సంవత్సరాల క్రితం ఉన్న వ్యక్తిత్వానికి, ప్రస్తుత తన వ్యక్తిత్వానికి చాలా తేడా ఉందని, వ్యక్తిత్వం నిరంతరం పరిణామం చెందుతూ ఉంటుందని సుమంత్ చెప్పుకొచ్చాడు. అలాగే సుమంత్ తన కెరీర్‌లో వదులుకున్న రెండు పెద్ద హిట్ల గురించి వివరంగా మాట్లాడారు. ఒకటి “నువ్వే కావాలి” కాగా, మరొకటి “దేశముదురు”. “నువ్వే కావాలి” చిత్రం మలయాళం సినిమా “నిరం” రీమేక్ అని, ఆ సినిమాను డేట్స్ సమస్యల వల్ల వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు.అప్పట్లో “యువకుడు” ,”పెళ్లి సంబంధం” చిత్రాలలో నటిస్తూ ఉండటంతో డేట్స్ సర్దుబాటు చేయలేకపోయానని, ఈ చిత్రం మిస్ అయినందుకు తనకు ఇప్పటికీ బాధ ఉందని సుమంత్ తెలిపారు. అయితే, “దేశముదురు” చిత్రం గురించి మాట్లాడుతూ, తాను చేస్తే అది హిట్ అయ్యేది కాదని, అల్లు అర్జున్ మాత్రమే ఆ పాత్రకు పూర్తి న్యాయం చేశారని సుమంత్ తెలిపారు. పూరి జగన్నాథ్ మొదట ఈ కథను తనకే చెప్పారని, కానీ అది తనకు సెట్ అవదని తాను భావించానని అన్నారు. “ఇడియట్”



## టీనేజ్ గ్యాంగ్ కు టెంపర్ లేపే OTT సిరీస్..

మొదటి రెండు సీజన్లు సృష్టించిన సంచలనం తర్వాత, ఇప్పుడు మేకర్స్ మరింత ఆసక్తికరమైన కథలతో ‘ష్..!’ సీజన్ 3 తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుత సమాజంలో యువతీ యువకుల మధ్య ఉండే ప్రేమ, ఆకర్షణ, మానసిక భావోద్వేగాలు మరియు శారీరక సంబంధాల చుట్టూ ఈ సిరీస్ కథాంశాలు తిరుగుతాయి.కేవలం బోల్డ్ సీన్స్ మాత్రమే కాకుండా, నేటి తరం రిలేషన్‌షిప్స్‌లో ఉండే సున్నితమైన అంశాలను, వారు ఎదుర్కొనే సమస్యలను ఇందులో చాలా ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ సిరీస్ పూర్తిగా అడల్ట్స్ ఉద్దేశించినది కావడంతో దీనికి ‘ూ’ సర్టిఫికేట్ లభించింది. సరికొత్త నటీనటులు మరియు ఆకర్షణీయమైన కథనంతో దర్శకుడు ఈ మూడో సీజన్‌ను మునుపటి కంటే చాలా విభిన్నంగా, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

కేవలం బోల్డ్ సీన్స్ మాత్రమే కాకుండా, నేటి తరం రిలేషన్‌షిప్స్‌లో ఉండే సున్నితమైన అంశాలను, వారు ఎదుర్కొనే సమస్యలను ఇందులో చాలా ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ సిరీస్ పూర్తిగా అడల్ట్స్ ఉద్దేశించినది కావడంతో దీనికి ‘ూ’ సర్టిఫికేట్ లభించింది. సరికొత్త నటీనటులు మరియు ఆకర్షణీయమైన కథనంతో దర్శకుడు ఈ మూడో సీజన్‌ను మునుపటి కంటే చాలా విభిన్నంగా, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.ఈ క్రేజీ వెబ్ సిరీస్ ప్రముఖ ప్రాంతీయ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అయిన ూప్తు ూ లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సిరీస్‌కు మరో ప్రధాన బలం ఇందులో నటించిన భారీ తారాగణం. టాలీవుడ్ గ్లామర్ బ్యూటీ, బిగ్‌బాస్ ఫేమ్ దివి వాద్య (ఐఅజఱ ఝుస్త్రఝు) ఇందులో అత్యంత కీలకమైన, వైల్డ్ అండ్ బోల్డ్ క్యారెక్టర్‌లో జీవించేసింది. ఈ సిరీస్ లోని ప్రతి ఎపిసోడ్ ఒక సరికొత్త ప్రేమకథను, విభిన్నమైన ఎమోషన్స్‌ను ఆవిష్కరిస్తూ వీక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

ఈ క్రేజీ వెబ్ సిరీస్ ప్రముఖ ప్రాంతీయ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అయిన ూప్తు ూ లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికే విడుదలైన ఈ సిరీస్‌కు మరో ప్రధాన బలం ఇందులో నటించిన భారీ తారాగణం. టాలీవుడ్ గ్లామర్ బ్యూటీ, బిగ్‌బాస్ ఫేమ్ దివి వాద్య (ఐఅజఱ ఝుస్త్రఝు) ఇందులో అత్యంత కీలకమైన, వైల్డ్ అండ్ బోల్డ్ క్యారెక్టర్‌లో జీవించేసింది. ఈ సిరీస్ లోని ప్రతి ఎపిసోడ్ ఒక సరికొత్త ప్రేమకథను, విభిన్నమైన ఎమోషన్స్‌ను ఆవిష్కరిస్తూ వీక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.ఒకప్పుడు సౌత్ సినీ ఇండస్ట్రీని తన అందచందాలతో